క్లుప్తంగా

కాంగ్రెస్‌దే అధికారం



వెంగళరావునగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకుడు సుధాకర్

సత్తుపల్లి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. పట్టణంలోని వెంగళరావునగర్‌లో గురువారం గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఉడతనేని అప్పారావు, దూదిపాల రాంబాబు, మందపాటి రవీందర్‌రెడ్డి, మౌలాలీ, కొత్తూరు కోటేశ్వరరావు, తోట గణేష్, మానస నాని, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడికి సత్కారం



కిషోర్‌ను అభినందిస్తున్న పొంగులేటి

వైరా: వైరా నియోజకవర్గ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా ఎన్నికైన గరిడేపల్లి కిషోర్‌ను గురువారం పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయాబాయి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మా రోశయ్య, యూసఫ్, గోపిచంద్, గోపినాథ్, మున్నా, చంద్ర శేఖర్, నిఖిల్, జాన్‌పాషా, నవీన్, నితిన్, రాజేష్ నోయల్ తదితరులు పాల్గొన్నారు

కుర్చీలు వితరణ



అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు అందిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని జింకలగూడెం అంగన్వాడీ కేంద్రానికి సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో కుర్చీలు, కూల్ వాటర్ క్యాన్, టేబుల్స్, పుస్తకాలు, వస్తువులు బద్రపరుచుకునే ర్యాకర్లను వితరణగా అందించారు. ఏనుగు కిరణ్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు ఏనుగు కిషోర్ బాబు, సుమన్ బాబు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం



మెడికల్ సీటు సాధించిన ఫణితి వేదాంత్‌ను సత్కరిస్తున్న వైరా వాసులు

వైరా: వైరా మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలోని ఫణితి అబ్బాస్, రాజేశ్వరీల కుమారుడు ఫణితి వేదాంత్ సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. దీంతో వార్డు కౌన్సిలర్ భర్త ఫణితి సైదులు ఆధ్వర్యంలో విద్యార్థిని గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రూ.10,000 ల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, పోటు మధు, దార్ల శేఖర్, సీతారాములు, వెంకటేశ్వరరావు, గురవయ్య, సుందరయ్య, శేషగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి

సత్తుపల్లిరూరల్: గంగారం సాయిస్ఫూర్తి ఇంజ నీరింగ్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ రత్నకుమారి మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యతో పాటు మౌళిక సదుపాయల కల్పనతో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. హెటిరో డ్రగ్స్ అధినేత డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి వర్చువల్‌గా పంపిన సందేశాన్ని విద్యార్థులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ సీహెచ్ విజయ్‌కుమార్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధం

ఘనంగా రాఖీ పౌర్ణమి

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ (రాఖీ) పండుగ వేడుకలను గురువారం అన్ని మండలాల్లోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ ఏడాది పౌర్ణమి ఘడియలు ఉదయం పూట వరకే ఉండటంతో మహిళలు తెల్లవారు జామునే తమ సోదరుల ఇళ్లకు వెళ్లి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు సోదరులు తమ సోదరీమణులను ఆశీర్వదించి, కానుకలు అందించారు. అనంతరం గ్రామాల్లోని ఆలయాలకు వెళ్లి పూజలు జరుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర : కలెక్టర్ గౌతమ్‌కు రాఖీ కడుతున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ విద్యాలత



సత్తుపల్లి: మట్టా రాగమయిని ఆశీర్వదిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు



సత్తుపల్లిటౌన్: మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు



సత్తుపల్లిరూరల్: బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి



తల్లాడ: ఎంపీపీ శ్రీనివాసరావుకు రాఖీ కడుతన్న లూర్దుమాత హెచ్‌ఎం మేరీ



ముదిగొండ: వెంకటాపురంలో..



పొంగులేటికి రాఖీ కడుతున్న బొర్రా రాజశేఖర్ సతీమణి



ఎర్రుపాలెంలో..



వైరారూరల్: రాఖీ కడుతున్న సోదరి



బోనకల్‌లో..



చింతకాని : లచ్చగూడెం గ్రామంలో..



సత్తుపల్లి: ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు రాఖీలు కడుగుతున్న సోదరీమణులు



వైరా : ఎమ్మెల్యే రాములునాయక్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు



మధిర : జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌కు రాఖీ కడుతున్న సోదరి జ్యోతి



ఏన్కూరు: మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు రాఖీ కడుతున్న జెడ్పీటీసీ బుజ్జి



సత్తుపల్లిటౌన్: రాఖీలు కడుతున్న చిన్నారులు



కొణిజర్ల: తీగలబంజరలో..

ఆర్టీసీకి రాఖీ రద్దీ



బస్టాండ్‌లో పర్యవేక్షిస్తున్న డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ

సత్తుపల్లిటౌన్: రాఖీ పౌర్ణమి సందర్భంగా సత్తుపల్లి బస్టాండ్ గురువారం ప్రయాణికులతో కిటకిటలాడింది. దూర ప్రాంతాల్లో ఉన్న సోదరులకు రాఖీలు కట్టేందుకు వెళ్లి వచ్చేవారితో బస్సులన్నీ రద్దీగా మారటంతో బస్టాండ్‌లో సందడి వాతావరణం నెలకొంది. ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, అధికారులు బస్టాండ్‌లోనే నిరంతరం బస్సుల ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణీకుల కోసం అదనపు సర్వీస్‌లను నడిపినట్లు వారు తెలిపారు. అదే విధంగా టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రకటించిన లక్కీడ్రాకు మహిళల నుంచి స్పందన లభించింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణీకులు టిక్కెట్ల వెనుక పేరు, ఫోన్ నంబర్ రాసి బస్టాండ్‌లోని లక్కీడిప్ బాక్స్‌లో వేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది కిన్నెర ఆనంద్, శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధికి టీకాలు



నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బోనకల్: మండలంలోని మోటమర్రి గ్రామంలో పశువైద్యాధికారి అన్వేష్ గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. అదే విధంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కేతినేని ఇందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్‌గా వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు మరీదు నాగేశ్వరరావు, పశువైద్య సిబ్బంది జి.నాగేంద్రకుమార్, చిన్నయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో రుద్రహోమం



కారేపల్లి శివాలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్న అర్చకుడు

కారేపల్లి: రాఖీపౌర్ణమి సందర్భంగా గురువారం కారేపల్లిలోని శ్రీవిఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి (శివాలయం) దేవాలయంలో మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో రుద్రహోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు గుండు రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో రుద్రహోమం, నవగ్రహ హోమం, జయాదిహోమాలు, పూర్ణాహుతి, మహానివేదన నీరాజనం మహామంత్రపుష్పం వంటి కార్యక్రమాలను నిర్వహించి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సమాజ్ సంఘం సభ్యులు సురేందర్ మనియార్, సురేష్ బూబ్ దంపతులు పాల్గొన్నారు.

తిరుపతికి ‘భట్టి’ టీం సభ్యులు



బస్సులో భట్టివిక్రమార్కతో పాదయాత్ర టీం సభ్యులు

మధిర: తెలంగాణ రాష్ట్రంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న టీం సభ్యులు ప్రత్యేక బస్సులో గురువారం తిరుపతికి వెళ్లారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు కోసం పీపుల్స్ మార్చ్ పేరుతో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు భట్టివిక్రమార్క చేసిన పాదయాత్రలో ప్రారంభం నుంచి చివరి వరకు పాదయాత్రలో పాల్గొన్న వ్యక్తిగత సిబ్బంది, నాయకులు, భద్రతా సిబ్బందితో కలిసి తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రత్యేక బస్సులో భట్టివిక్రమార్క తరలివెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా 109 రోజుల పాటు చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసినందున వేంకటేశ్వరుడి దర్శనానికి వెళ్తున్నామని భట్టి తెలిపారు.

కార్లు ఢీకొని ముగ్గురికి గాయాలు

చింతకాని: మండలంలోని జగన్నాథపురం గ్రామ సమీపంలో గురువారం రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయలైనాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారును బోనకల్ వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న బోలేరో వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఖమ్మం నగరానికి చెందిన నవధీర్, రాధ, నవ్య ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. వాడపల్లి కోటేశ్వరరావు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

పంటను కాపాడేందుకు రైతు అగచాట్లు



చేతి పంపుకు పీవీసీ పైపును అమర్చి పొలానికి నీరు అందిస్తున్న రైతు



నెర్రలు బారి ఎండిపోతున్న వరిపొలం

వైరారూరల్: మండలంలోని గరికపాడు గ్రామానికి చెందిన రైతు లక్కిరెడ్డి కృష్ణారెడ్డి తాను సాగు చేస్తున్న ఎకరం వరి పంటలను కాపాడుకునేందుకు తీవ్ర అగచాట్లు పడుతున్నాడు. కృష్ణారెడ్డి ఈ ఏడాది గరికపాడులోని అంజనేయస్వామి దేవాలయానికి సంబంధించిన ఎకరం భూమిని కౌలుకు తీసుకొని వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేశాడు. ఈ భూమి వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు చివరిగా ఉండడంతో పాటు ఆగస్టులో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో.. సాగునీరు అందక పొలం పూర్తిగా నెర్రలు బారి ఎండిపోతుంది. దీంతో బాధిత రైతు పంటను కాపాడుకునేందుకు.. చేతిపంపుకు పీవీసీ పైపులు అమర్చి పొలాన్ని తడిపేందుకు శ్రమించాడు. అయినప్పటికీ పావు వంతు కూడా తడవకపోవడంతో నిరాశ చెందాడు.

బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో శ్రీసాయిబాబా ఆలయాల్లో గురువారం బాబా విగ్రహాలకు శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు సాయినాథుడిని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఆర్ కోటేశ్వరరావు, గాదె కృష్ణారెడ్డి, కరివేద శ్రీనివాసరావు, ఆరుమల్లి వెంకట్ మోక్షజ్ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి,సుబ్బారావు తదితరులు ఉన్నారు.

పరామర్శ..



ఏలియా కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

సత్తుపల్లిరూరల్: మండలంలోని మేడిశెట్టివారిపాలెం క్రాస్‌రోడ్‌లో ప్రభుత్వ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి ఏలియా ఇటీవల మరణించాడు. గురువారం వారి స్వగృహం వద్ద మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ ఏలియా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్రపాటి సాల్మన్ రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోళ్ల అప్పారావు, హలావత్ వెంకటేశ్వర్లు, కాలం కృష్ణ, కొండూరు కిరణ్, పెద్దబోయిన దుర్గాప్రసాద్, జొన్నలగడ్డ శ్రీను, తోట రాజేష్, మహిళా నాయకురాలు కనపర్తి కుమారి, రాయల కోటేశ్వరరావు, తుమ్మూరు లక్ష్మారెడ్డి ఉన్నారు.

నేడు నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ సమావేశం

సత్తుపల్లి: సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం మంగళవారం స్థానిక శ్రీలక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివవేణు, సాల్మన్‌రాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బూత్ లెవల్ ఏజెంట్స్, ఎన్రోలర్స్, గ్రామ, వార్డు, కాంగ్రెస్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరౌతారని తెలిపారు.

మేమంతా తుమ్మల వెంటే ఉంటాం..



బిల్లుపాడులో సమావేశమైన తుమ్మల వర్గీయులు

తల్లాడ: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వనందున ఆయన తీసుకెనే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తుమ్మల అనుచరులు పేర్కొన్నారు. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో తల్లాడ మండల వ్యాప్తంగా ఉన్న తుమ్మల అనుచరులు గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు తుమ్మల వెంటే ఉండాలని తీర్మానించారు. తుమ్మల ప్రధాన అనుచరులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి మాట్లాడుతూ.. తమ్మలను తక్కువ అంచనా వేసి పాలేరు అసెంబ్లీ సీటు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కందాల ఉపేందర్‌రెడ్డికి కేటాయించడం సరికాదన్నారు. కుట్రలు, కుతంత్రాలు పన్ని మాజీ మంత్రి తుమ్మలకు టికెట్ రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం, జిల్లా అభివృద్ధిలో తుమ్మల పాత్ర కీలకమని, త్వరలోనే తుమ్మల సత్తా ఏంటో తెలుస్తుందన్నారు. తుమ్మల గెలిస్తే మంత్రి అవుతారని, కొందరి ప్రాబల్యం తగ్గుతుందనే కుట్రతో టికెట్ రాకుండా అడ్డుపడ్డారన్నారు. కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీనివాసరావు, మారెళ్ల లక్ష్మణ్‌రావు, ఆదూరి దాసురావు, కొమ్మినేని ప్రభాకర్‌రావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, మూకరప్రసాద్, కోడూరి రాము, పి.కోటయ్య పాల్గొన్నారు.

వైద్య సేవలు అందించడం అభినందనీయం

తల్లాడ: మండలంలోని లూర్దుమాత ఆస్పత్రిలో వైద్య సేవలు అందించేందుకు నూతన టెక్నాలజీతో ముందుకు రావడం అభినందనీయమని ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. గురువారం తల్లాడలోని లూర్దుమాత హాస్పటల్ అదనపు విభాగాలను ఎంపీపీ ప్రారంభించి మాట్లాడుతూ.. నూతన విభాగంలో సీనియర్ వైద్యుడు వీడీఆర్ కుమార్ వైద్య సేవలందిస్తారు. ఈ ప్రాంత ప్రజలకు గత 50 ఏళ్లగా వైద్య సేవలందిస్తుందన్నారు. కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పాట్టేటి సంధ్యారాణి, ఎంపీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.వీరమోహన్‌రెడ్డి, కాపా మురళీకృష్ణ, దుగ్గిదేవర వెంకట్‌లాల్, ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, సిస్టర్ జెసింత మేరీ, నంబూరి మదు, కర్నాటి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో పాల్గొననున్న ఎంపీపీ..

హైదరాబాద్‌లో శుక్రవారం జరిగే భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు పాల్గొనేందుకు అవకాశం దక్కింది. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి ఎంపీపీకి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు నాకు అవకాశం దక్కటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ వజ్రోత్సవాల ముగింపు వేడుకలు మధ్యాహ్నం 2:45 నిముషాలకు ప్రారంభమవుతాయన్నారు. ఈ వేడుకలకు సీఎం, మంత్రులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

చేతిపంపు ప్రారంభం



చేతి పంపును ప్రారంభిస్తున్న ఎంపీటీసీ లక్ష్మి

వైరారూరల్: మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో సీఎస్ఐ చర్చి ఆవరణలో జీఎస్ఎస్ సంస్థ ఆర్థిక సాయంతో నిర్మించిన చేతి పంపును గురువారం ఎంపీటీసీ కిలారు లక్ష్మీ ప్రారంభించారు. చర్చిలో ప్రార్థనలు చేసే క్రైస్తవ సంఘస్తులు తాగునీటి కోసం ఇక్కట్లు పడకుండా జీఎస్ఎస్ సంస్థ చేతిపంపును ఏర్పాటు చేసిందన్నారు. వారు చేసే సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

ఏకగ్రీవంగా ముష్టికుంట్ల సహకార సంఘం ఎన్నిక



వెంకటేశ్వర్లుకు నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి నాగేశ్వరరావు

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన బోయినపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యాడు. గతంలో అధ్యక్షుడిగా ఉన్న కొంగర వెంకటనారాయణ రాజీనామా చేయడంతో అధ్యక్ష స్థానం ఖాళీ అయ్యింది. దీంతో ప్రభుత్వం ఈ నెల 28న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. గురువారం ఎన్నికల అధికారి నాగేశ్వరరావు ఎన్నిక నిర్వహించారు. మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాను 11 మంది డైరెక్టర్లు హాజరైయ్యారు. నామినేషన్ కేవలం ఒక్కటి మాత్రమే దాఖలు కావడంతో సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బోయినపల్లి వెంకటేశ్వర్లును అధ్యక్షుడిగా ప్రకటించి నియామకపు పత్రాన్ని ఎన్నికల అధికారి నాగేశ్వరరావు అందజేశారు. అనంతరం డైరెక్టర్లు వెంకటేశ్వర్లును అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఉమామహేశ్వరావు, డైరెక్టర్లు కొంగర వెంకటనారాయణ, షాజాహాన్, ఉస్సేన్, నాగేశ్వరరావు, హరికిషన్‌రావు తదితరులున్నారు.